క్లుప్తంగా

రూ.3.07 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సింగరాయకొండ: మండలంలోని పలు గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.3.07 కోట్లతో 15 అభివృద్ధి పనులకు ఎంపీడీఓ డి.జయమణి శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ ఏఈ కోట శ్రీహరి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం

కనిగిరి రూరల్: పట్టణంలో డ్రైనేజీ కాలువల సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శివగనర్ కాలనీలో చైర్మన్ పర్యటించారు. శానటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్కే నాయబ్ రసూల్, సచివాలయ సెక్రటరీ రహమతుల్లా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



పంచాయతీ కార్యదర్శిని సన్మానిస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులు

పామూరు: పామూరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా జీవీ అరవిందరెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా శుక్రవారం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్‌రసూల్, యూత్ కార్యదర్శి ఇర్రి కృష్ణారెడ్డి, యాటా రాఘవేంద్ర, ఓగూరు ఏడుకొండలు, ఎంబీటీ నాయబ్ రసూల్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరాం శ్రీనివాసులు పలువురు పీఎస్ అరవిందను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పంచాయతీలో సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వడ్డీ లేని రుణాలపై అవగాహన



మాట్లాడుతున్న ఏపీఎం బల్లికూర గోపీనాథ్

కొండపి: డ్వాక్రా మహిళలకు జీవనోపాధి పెంపొందించేందుకు వడ్డీ లేని రుణాలపై శుక్రవారం స్థానిక వెలుగు కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఏపీఎం బల్లికూర గోపీనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పీఎంఈజీపీ, ఎఫ్ఎంఈ, లక్పతి దీదీ పథకం, మహిళలకు జీవనోపాధి పెంపొందించేందుకు అందిస్తున్న వడ్డీలేని రుణాలపై వెలుగు సిబ్బందికి అవగాహన కల్పించారు. అదే విధంగా వయోజన లిట్రసీపై సర్వే చేయాలని సూచించారు. ఆర్థిక లావాదేవీలను ఎప్పటికప్పుడు పుస్తకాల్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. వెలుగు సిబ్బంది, వీవోఏలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై నాగమల్లేశ్వరరావు

టంగుటూరు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన బాపూజీ కాలనీ జాతీయ రహదారిపై రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సింగరాయకొండకు చెందిన బాపట్ల శివకుమార్ ఆర్టీసీ బస్సులో బాపూజీ కాలనీ జాతీయ రహదారిపై రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద దిగి కొంచెం ముందుకు నడుస్తున్నాడు. తూర్పునాయుడుపాలెం వైపు నుంచి రాంగ్ రూట్‌లో ద్విచక్ర వాహనదారుడు పొన్నారసు రవికుమార్ అతివేగంతో అజాగ్రత్తగా వచ్చి బాపట్ల శివకుమార్‌ను ఢీకొట్టాడు. ఎడమ కాలికి, ఒంటిపై రక్త గాయాలయ్యాయి. చికిత్స కోసం క్షతగాత్రుడిని ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు నివాళి

ఉలవపాడు: అనారోగ్యంతో మృతి చెందిన భీమవరం వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఆలూరు సింగయ్యకు వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, స్థానిక నాయకులు కృష్ణారెడ్డి, సుబ్బారావు, అనురాధ నివాళులర్పించారు.

లిక్కర్ జోరు.. మందుబాబులు బేజారు



డిపో డౌన్‌లో టెంట్ వేసి మద్యం విక్రయిస్తున్న దృశ్యం



షాపు వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

కనిగిరి రూరల్: తాము అధికారంలోకి వస్తే రూ. 99కే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని చెప్పిన కూటమి సర్కార్ తొలి రోజే మందు బాబులను మోసం చేసింది. ప్రయివేటు మద్యం దుకాణాల పేరితో లాటరీ విధానంలో వందల కోట్ల రూపాయలు మద్యం వ్యాపారుల నుంచి రాబడి పొంది కానీ ఇచ్చిన హామీ ప్రకారం ఎక్కడా రూ. 99కే మద్యం బాటిళ్ల విక్రయాలను అమలు చేయలేదు. అంతేగాక అన్ని రకాల నాణ్యమైన బ్రాండ్లను కూడా ఇంకా అందుబాటులోకి తేలేదు.

కనిగిరి సర్కిల్‌లో..

కనిగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పట్టణంతో పాటు, 5 మండలాల్లో 19 షాపులు హెచ్ఎం పాడు మండలంలో మరో 2 షాపులు మొత్తం 21 దుకాణాలు నియోజకవర్గంలో ఉన్నాయి. సర్కిల్ పరిధిలోని 19 షాపులకు గాను దాదాపు అన్ని షాపులు తెరుచుకున్నట్లే.

అభ్యంతరం తెలిపినా..

పట్టణంలో పలు షాపులుకు ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా.. షాపులు ఏర్పాటు చేశారు. పట్టణం



పట్టణంలోని మద్యం షాపు

లోని డిపో డౌన్‌లో రెండు షాపుల్లో ఒక మద్యం షాపు ఏర్పాటు చేయడం తెలిసి అక్కడి మహిళలు ముందుగానే అభ్యంతరం తెలిపారు. స్థలం శుభ్రం చేసే క్రమంలోనే అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా దానిని అపకుండా టెంట్ వేసి మరీ మద్యం అమ్మకాలు చేపట్టారు. దీంతో శుక్రవారం రాత్రి మహిళలు మద్యం షాపును ఎత్తి వేయాలంటూ నిరసన తెలిపారు. కాగా ఎక్సైజ్, ఉన్నతాధికారులకు విషయం చెప్పి అక్కడి నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై టి. శ్రీరాం తెలిపారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి పక్కనే నిబంధనలకు విరుద్ధంగా దుకాణం పెట్టారంటూ కొందరు స్థానికులు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే నిబంధనల ప్రకారమే తమ షాపు ఉందంటూ యథావిధిగా నిర్వాహకులు షాపును కొనసాగిస్తున్నారు.

కనిపించని ప్రీమియం బ్రాండ్లు..

తొలి రోజు మద్యం దుకాణాల్లో పేరున్న బ్రాండ్లకు సంబంధించిన మద్యం పెద్దగా కన్పించలేదు. మద్యం ప్రియులు అత్యధికంగా సేవించే తక్కువ నాణ్యత కల్గిన బ్రాండ్లు, బీర్లు మాత్రమే విక్రయాలకు పెట్టారు. తక్కువ ధరకే మద్యం అందుబాటులోకి వస్తుందని మందుబాబులు భావించారు. జోరున వానలను సైతం లెక్క చేయకుండా దుకాణాల వద్ద పడిగాపులు కాశారు. రూ. 99 మద్యం కోసం ఎగబడ్డారు.. కానీ పాత ధరలకే విక్రయాలు సాగించడంతో తీవ్ర అసహనానికి గురైయ్యారు.

మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలి

పామూరు: ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడానికి సిద్ధమైన సమయంలో మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పామూరులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి హనీఫ్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలని గతంలో ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు వ్యతిరేకంగా.. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ ఉద్యమాన్ని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించామని గుర్తు చేశారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, మస్తాన్, శంకర్, సీహెచ్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి

కొండపి: విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ ఒక వైపు నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో మరో



సీఎస్‌పురంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

వైపు కరువులు, వరదలు, వ్యాధులు, ప్రజలను వెంటాడుతున్నాయన్నారు. 2023–24 సంవత్సరాలకు సంబంధించి రూ.11 వేల కోట్లపైగా భారం వేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందని, అంతేకాకుండా రూ.20 వేల కోట్ల వరకు అదనపు భారం వేయాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, సర్దుబాటు చార్జీలు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు వందనం రూబెన్, వెంకటేశ్వర్లు, సుబ్బలక్ష్మి, జయరావు, బ్రహ్మయ్య, శామ్యూల్ పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారం తగదు

సీఎస్‌పురం(పామూరు): సర్దుబాటు పేరుతో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం సరైంది కాదని సీపీఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సీఎస్‌పురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని ప్రజలను నమ్మబలికి.. నేడు గద్దెనెక్కిన తరువాత కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు ఆవే విధానాలు అమలు చేయడం సరికాదన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట 2022–23 సంవత్సరానికి రూ.8,113 కోట్లు, 2023–24 సంవత్సరానికి మరో రూ.11 వేలకోట్లు ప్రజలపై భారం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. ప్రభుత్వ నిర్ణయం మార్చుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. వినతి పత్రాన్ని విద్యుత్ కార్యాలయంలో అందజేశారు. ఏసురత్నం, అజీద్ బాష, ఎ.వెంకటేశ్వర్లు, బి.జేసురత్నం, జి.యేసుదాసు, థామస్, తిరుపతమ్మ పాల్గొన్నారు.



పామూరులో మాట్లాడుతున్న హనీఫ్



కొండపిలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

ప్రకృతి వ్యవసాయంతో లాభం



కొండపి: వరి పంటను పరిశీలిస్తున్న ఏవో విజయ్‌కుమార్



కనిగిరి: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ



హాజీపురంలో నిర్వహిస్తున్న పొలం బడి

కనిగిరి రూరల్: రైతులు.. అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడిని పొందాలని ఏఓ జోత్స్న దేవి అన్నారు. ఏరువారిపల్లి, గోసుల వీడు రైతు భరోసా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటల్లో ఉన్న నీటిని చిన్న చిన్న కాలువలు చేసి బయటకు పంపించాలన్నారు. ఏపీసీఎస్ఎఫ్ నారాయణ మాట్లాడుతూ ప్రతి రైతు కనీసం అర ఎకరాలో ప్రకృతి వ్యవసాయ చేపట్టి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను పొందాలన్నారు. ఏఎంసీ సిబ్బంది కరిముల్లా ఫిరోజ్, ఏహెచ్ఏ ప్రసన్న, రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: విత్తన శుద్ధితోనే తెగుళ్ల నివారణ సాధ్యమని ఏఓ కె.రమణ అన్నారు. హాజీపురం గ్రామంలో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి, పండ్ల తోటల సాగు, నిమ్మ తోటలు పరిశీలించారు. ఈఇఓ గోపి క్రిష్ణ, వీఏఏలు నవ్య, భారతి, సుమ, కొండలు సిబ్బంది పాల్గొన్నారు.

వరి సాగులో మెళకువలు పాటించాలి

కొండపి: రైతులు వరి సాగులో మెళకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలని వ్యవసాయాధికారి డి.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోగినేనివారిపాలెం, మిట్టపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వరి పైరులో ప్రస్తుతం అక్కడక్కడా వరి దుబ్బులు ఏర్పడ్డాయని, ఎర్రగా మారిందని, దీని నివారణలో భాగంగా పొలంలో నీటి శాతం తక్కువ ఉండేలా చూసుకోవాలని రైతులకు తెలిపారు. రసం పీల్చే పురుగుతో ఆకులుపై తెల్లటి మచ్చలు వస్తాయని, వాటి నివారణకు పిప్రోనిల్ 300 మిల్లీ లీటర్ ఎకరాకు స్ప్రే చేసుకోవాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు డి.ఆదినారాయణ, కె.శ్రీకాంత్, ఏఈఓ పి.కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించండి

కందుకూరు: ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని పట్టణ ఎస్సై వి. సాంబశివయ్య వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ఎన్‌టీఆర్ సర్కిల్‌లో వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల యువత ఎక్కువగా మరణించడం లేదా అంగవైకల్యం పాలవడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు నడిపే సమయంలో అజాగ్రత్త, నిర్లక్ష్యంగా ఉండడమే దీనికి కారణమన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం వంటి కనీస జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతోందన్నారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందడంతో పాటు,



వాహనదారులతో మాట్లాడుతున్న ఎస్సై సాంబశివయ్య

ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు కలిగి ఉండాలన్నారు. ఒక వ్యక్తి నిర్లక్ష్యం అతని ప్రాణాలకే కాక ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పుతెచ్చే పరిస్థితి తెస్తుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, అతివేగంగా వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు అనుగుణంగా రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

బాల్య వివాహాల నిర్మూలన సామాజిక బాధ్యత



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి

కనిగిరి రూరల్: బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం బాల్య వివాహాల నివారణకు ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో కలిసి బాల్య వివాహ నిర్మూలన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ పాఠశాలల్లో బాల్య వివాహాల నిషేధిత చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్, 1098, అత్యవసర 112పై అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ, పోలీస్, న్యాయ సేవాధికార సంస్థ, డీఆర్‌డీఏ, మెప్మా, ఐసీడీఎస్, ఎన్జీవోలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్, న్యాయవాది ఎస్కే అబ్దుల్ గఫార్, సీడీపీఓ సరోజని, సూపర్ వైజర్లు పద్మజ, మల్లేశ్వరి, ధనలక్ష్మి, వివిధ సంస్థల ప్రతినిధులు గంధం శామ్యూల్, మంద్రు రమేష్, నవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మన్నెపల్లి వారి వివాహ వేడుకల్లో దద్దాల నారాయణ యాదవ్

వివాహ వేడుకల్లో దద్దాల



పామూరులో నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న దద్దాల



కంటు వారి వివాహ వేడుకల్లో..

కనిగిరి రూరల్: పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు మన్నెపల్లి నాగమణి తమ్ముడు మన్నేపల్లి ఏసు రత్నం, లక్ష్మీ దేవి వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూ వరులను ఆశీర్వదించారు. అలాగే పార్టీ పట్టణ నాయకుడు కంటు గురవయ్య కుమారుడు.. కంటు హరి ప్రసాద్, నందిని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీనివాసుల యాదవ్, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, పి. అరుణోదర్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గొబ్బిళ్ల శ్రీను, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, చిన్ని గారి కొండలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు శుభాకాంక్షలు

పామూరు: మండల కేంద్రమైన పామూరుతోపాటు గ్రామాల్లో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు. స్థానిక పువ్వాడి ఫంక్షన్ హాలులో జరిగిన వైఎస్సార్ సీపీ నాయకులు పబ్బతి సూర్యనారాయణ, లక్ష్మిల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులైన గీతాలహరి, అఖిల్‌లను ఆశీర్వదించారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయ భాస్కర్ రెడ్డి, ఇర్రి కృష్ణారెడ్డి, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, మంచికంటి మధు, చెనికల శ్రీనివాసులు, ఖాదర్‌బాషా, బారాషరీఫ్, షేక్ ఖాజావలి, దర్శి సుబ్రమణ్యం, కొత్తూరి రవిబాబు, కాలేషా, రసూల్, కె.వెంకటరత్నం, స్వర్ణ ఏడుకొండలు, వాకమళ్ల రాజశేఖర్, మర్రి రాజుయాదవ్, ఆర్.మహేంద్ర ఉన్నారు.

డిస్‌లెక్సియాపై అవగాహన ర్యాలీ



సీఎస్‌పురంలో డిస్లెక్సియాపై అవగాహన ర్యాలీ



పామూరు: అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంఈఓ కరుణకుమారి

పీసీపల్లి: స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రపంచ డిస్లెక్సియా వార్షికోత్సవం సందర్భంగా నిర్దిష్ట అభ్యాస వైకల్యాలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పిల్లల్లో పురోభివృద్ధి పెంచడంపై ర్యాలీ చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారులు జి. సంజీవి, ఆర్. శ్రీనివాసులు, హెచ్ఎం డేగ ఆంజనేయులు పాల్గొన్నారు.

నిర్దిష్ట అభ్యాస వైకల్యాలపై అవగాహన ర్యాలీ

కొండపి: మండలంలోని వెన్నూరు జిల్లా ఉన్నత పాఠశాలలో భవిత కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.భారతి అధ్యక్షతన విద్యార్థులతో శుక్రవారం డెస్లెక్సియా వారోత్సం నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా ఎంఈవో–1,2 సురేఖ, రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థుల్లో, దివ్యాంగుల్లో పురోభివృద్ధి పెంచడంపై నిర్దిష్ట అభ్యాస వైకల్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. భవిత కేంద్ర అధ్యాపకులు, ప్రత్యేక విద్యా రిసోర్స్ పర్సన్ నాగజ్యోతి, హనుమంతురావు, మల్లికార్జున, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): అభ్యసన వైకల్యం అధిగమించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంఈఓలు జగన్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు. భవిత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి డిస్లెక్సియాపై అవగాహన పెంచేందుకు వాకథన్ ర్యాలీ చేపట్టారు. హెచ్ఎం షేక్ ఖాదరున్నీ సాబేగం, ఐఈఆర్టీ వెంకటరావు, రంజిత్, ప్రత్యేక ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, సీఆర్‌పీ సతీష్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పామూరు: డిస్‌లెక్సియాపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి ఎంఈఓ జి.కరుణకుమారి అన్నారు. భవిత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులు



కనిగిరిలో ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంఈఓలు

స్థానిక జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నుంచి అవగాహన పెంచేందుకు అవగాహన ర్యాలీ ప్రారంభించారు. పదాలను సరిగా పలకలేకపోవడం, రాయలేకపోవడం, త్వరితగతిన చదవలేకపోవడం, మనస్సులో చదవలేకపోవడం, వేరేవాళ్లు చదువుతుంటే దానిని అర్థం చేసుకోలేక పోవడం దీని ప్రధాన లక్షణమన్నారు. జీహెచ్ఎస్ హెచ్ఎం రామస్వామి, ఐఈఆర్‌టీ రాజారాం, ఎస్ఎస్ సుకవిత, పీడీ మస్తాన్‌బీ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: భవిత విద్యా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓలు డి. సుబ్బారావు, యువీ నారాయణ రెడ్డి ప్రారంభించారు. పిల్లల అభ్యసన సామర్థ్యాలు.. వాటి లోపం తదితర విషయాలను వివరించారు. ఐఈఆర్‌టీలు సైమన్ గోపాల కృష్ణయ్య, డాక్టర్ పుల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈఓలు